Aum Sri Sai Ram

# Sri Sathya Sai Seva Organisations

ANDHRA PRADESH

Er.S.G.Chalam, B.E.,
State President

Geetanjali, 50-50-24/C
Balayya Sastry Layout,
Seethammadhara,
Visakhapatnam-530 013

సర్క్యులర్ నెం.56/ఎస్.పి/ఎపి

తే 11.12.2019 ది.

## స్కార్ఫ్ వినియోగం, స్వామివారి సింహాసనం ఏర్పాటు, ఎసెన్స్ పుస్తకం - సూచనలు

సాయి సోదర సోదరీమణులకు సాయిరాం!

అఖిల భారత అధ్యక్షులు శ్రీ నిమిష్ పాండ్యా గారు స్కార్ఫ్, స్వామివారి సింహాసనము, ఎసెన్స్ పుస్తకం లకు సంబందించి ఈ క్రింది సూచనలు చేయడం జరిగినది. వీటిని జిల్లా సమన్వయకర్తలు, సమితి మరియు భజన మండలి కన్వీనర్లు అందరికీ తెలియజేసి వీటిని తప్పక అన్ని కార్యక్రమాలలో పాటించవలెను.

"భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి అనుగ్రహంతో, 2019, నవంబరు 21, 22 తేదీలలో, ప్రశాంతినిలయంలో జరిగిన శ్రీ సత్యసాయి సేవా సంస్థలు అఖిల భారత సమితి కన్వీనర్ల సమావేశములో ఈ క్రింది ముఖ్యమైన నిర్ణయములు తీసుకొనుట జరిగినది. అవి

1. స్కార్ఫ్ వినియోగం - శ్రీ సత్యసాయి సేవా సంస్థ పదాధికారులందరూ మొదట సేవాదళ్ సభ్యులే కావునా సంస్థలో జరుగుచున్న అన్ని కార్యక్రమములు, సేవలు మరియు సమావేశములన్నింటికీ మనందరం తప్పని సరిగ స్కార్ఫ్ ధరించవలెను.
2. స్వామి వారి సింహాసనం - సంస్థ కార్యక్రమాలలో స్వామివారి సింహాసనం ఉపయోగించినప్పుడు అత్యంత భక్తి శ్రద్దలను కనపర్చి స్వామి స్వయంగ అక్కడ కూర్చొని ఉన్నారనే భావనతో ఆ సింహాసనం చుట్టూ జరుగుచున్న కార్యక్రమము అత్యంత భక్తి ప్రపత్తులతో, వ్యక్తిగత శ్రద్దతో నిర్వహించడం అతి ముఖ్యమైనది. దీనిని మనం సంస్థలో ఉన్న అందరికీ తెలియజేయాలి.
3. ఎసెన్స్ - శ్రీ సత్యసాయి సేవా సంస్థకు విధి విధానాలను తెలియజేయు ఎసెన్స్ అనే పుస్తకంను ప్రస్తుత మరియు భవిష్యత్తు పదాధికారులు, సేవాదళ్ సభ్యులు, బాలవికాస్ గురువులు, భజన సింగర్స్ అందరికీ ఈ పుస్తకం అందుబాటులో తీసుకువచ్చి వారందరూ తెలుసుకొనే విధంగా చర్యలు తీసుకొనవలెను.

అఖిల భారత అధ్యక్షులు సూచించిన పై విషయములను జిల్లా అధ్యక్షులు వారి జిల్లాలలో జిల్లా సమన్వయకర్తలు, సమితి కన్వీనర్లు, భజన మండలి కన్వీనర్లు అందరికీ తెలియజేసి అత్యంత శ్రద్దగా పాటించవలెను.

సదా సాయి సేవలో

(ఎస్.జి.చలం)

(R)0891-2551624, 5538224, (0) 0891-2569592, 2502582,Cell: 98491-22466
e-mail: sgchalam@yahoo.com
Wherever you are, you are mine - Baba